# డీఎస్సీ-2018 షెడ్యూల్ విడుదల

## మొత్తం పోస్టులు 12,370 • ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ

## మార్చి 23, 24, 26 తేదీల్లో రాత పరీక్షలు • డిసెంబర్ / జనవరిలో టెట్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 12,370 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 15న డీఎస్సీ-2018 నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 11 నాటికి ఎంపికైనవారికి నియామక పత్రాలు ఇవ్వాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం సచివాలయంలో విడుదల చేశారు. మార్చి 23, 24, 26 తేదీల్లో రాతపరీక్ష నిర్వహించనున్నారు. ఖాళీగా ఉన్న 10,313 స్కూల్ అసిస్టెంట్స్, ఎస్‌జీటీ, లాంగ్వేజ్ పండిట్స్, పీఈటీ తదితర పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి రెండు కేటగిరీల్లో అదనపు పోస్టులు 860, ఆదర్శ పాఠశాలల్లో 1197 ఖాళీలు కలిపి మొత్తం 12,370 పోస్టులు భర్తీ చేయనున్నారు.

**కమిటీని నియమించాం: మంత్రి గంటా**

10,313 రెగ్యులర్ టీచర్ పోస్టుల భర్తీకే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపిందని, మిగిలిన పోస్టులకు క్లియరెన్స్ రావాల్సి ఉందని మంత్రి గంటా తెలిపారు. జిల్లాల వారీగా పోస్టులు, సబ్జెక్టుల వారీ ఖాళీలు తదితర వివరాలను త్వరలో వెల్లడిస్తామని చెప్పారు. ఈ నెల/జనవరిలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టెట్‌లో ఉత్తీర్ణులైనవారే డీఎస్సీకి అర్హులన్నారు. 1998, 2008, 2012 డీఎస్సీల్లో ఎంపికైన అభ్యర్థుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం

### పోస్టులు ఇలా..

| | |
|---|---|
| పాఠశాల సహాయకులు(ఎస్ఏ), ఎస్జీటీ, భాషాపండితులు, పీఈటీ పోస్టులు: | 10,313 |
| ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు: | 860 |
| ఆదర్శ(మోడల్) పాఠశాలల్లో పోస్టులు: | 1,197 |

ఈ పోస్టుల్లోనే **3,407** పోస్టులకు ఆర్థిక శాఖ నుంచి అనుమతి రావాల్సి ఉంది.